ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం | 04 నవంబరు, 2026 | పేజీలు : 08


మహబూబాబాద్‌ను కరువు జిల్లాగా ప్రకటించాలి



వరంగల్ నగర అభివృద్ధి ప్రాజెక్టుల డిపిఆర్‌లపై సమీక్ష

వివరాలు తెలియజేసిన కలెక్టర్, జిడబ్ల్యూఎంసి ప్రత్యేక అధికారి చాహత్ బాజ్ పాయి

ప్రజాపక్షం/హనుమకొండ: అర్బన్ ఛాలెంజ్ ఫండ్‌కు సంబంధించి వరంగల్ నగరంలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టులపై కేంద్ర పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్) సెక్రెటరీ సత్యేంద్ర సింగ్, జాయింట్ సెక్రెటరీ, మిషన్ డైరెక్టర్ ఇషా , ఇతర ఉన్నతాధికారులు మంగళవారం న్యూఢిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నాలుగవ నేషనల్ అపెక్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. హనుమకొండ కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, కుడా వైస్ చైర్ పర్సన్ చాహత్ బాజ్ పాయి, మున్సిపల్ కమిషనర్ వెంకన్న, ఇతర అధికారులు పాల్గొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వరంగల్ నగరానికి సంబంధించి స్ట్రామ్ వాటర్ డ్రెయిన్లు, ఖిలా వరంగల్‌లో మోటు అభివృద్ధి, వరంగల్ బస్ స్టేషన్, హనుమకొండ చౌరస్తా అభివృద్ధి, మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ అభివృద్ధికి సంబంధించిన ప్రాజెక్టుల డీపీఆర్‌లపై సమీక్ష చేశారు.ఈ సమావేశంలో హనుమకొండ కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, కుడా వైస్ చైర్ పర్సన్ చాహత్ బాజ్‌పాయి ప్రాజెక్టులకు సంబంధించి సమగ్ర వివరాలతో కూడిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా వరంగల్ నగరంలో భవిష్యత్తులో వరదలను నివారించేందుకు స్ట్రామ్ వాటర్ డ్రెయిన్ల నిర్మాణం ఎంతో అవసరమని, ఇందుకు సంబంధించిన డీపీఆర్‌ను ఇప్పటికే తయారు చేశామని, ప్రాజెక్టుకు ఆమోదం తెలపాలని వివరించారు. అదేవిధంగా ఖిలా వరంగల్‌లో మోటు అభివృద్ధికి, హనుమకొండ చౌరస్తా, మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ కు సంబంధించిన ప్రాజెక్టుల డీపీఆర్‌ల ను కూడా తయారు చేసి సమర్పించినట్లు కలెక్టర్ తెలిపారు.వరంగల్ నగరానికి సంబంధించి వివిధ అభివృద్ధి పనుల ప్రాజెక్ట్ ల డీపీఆర్‌ల పట్ల కేంద్ర గృహ నిర్మాణ పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సెక్రెటరీ సత్యేంద్ర సింగ్, జాయింట్ సెక్రెటరీ, మిషన్ డైరెక్టర్ ఇషా కలియా, ఇతర ఉన్నతాధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. వరంగల్ నగరంలో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు అపెక్స్ కమిటీ సూత్రప్రాయ అంగీకారాన్ని తెలిపింది. ఈ సమావేశంలో వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ రాజ్ కుమార్, ఈఈ రవికుమార్, కుడా సిపిఓ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



ఆలయ అభివృద్ధి పనులు
వేగవంతం చేయాలి: ఎమ్మెల్యే



ప్రజాపక్షం/రాయపర్తి: స్వయం వక్త శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని పాలకుర్తి ఎంఎల్ఏ మామిడాల యశస్విని రడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని వెంకటేశ్వరపల్లి గ్రామంలోని స్వయం వక్త శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని జిల్లా కలెక్టర్ సత్యశారదాతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వారికి ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆలయ అభివృద్ధి పనులపై జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ యశస్వినిరెడ్డి మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులను త్వరలో పునఃప్రారంభిస్తామని అన్నారు. సన్నూరు వెంకటేశ్వరస్వామి ఆలయానికి ఎంతో చారిత్మక, ఆధ్యాత్మిక చరిత్ర ఉందని అన్నారు. ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన సదుపాయాలు అందిస్తామని తెలిపారు. ఆలయ అభివృద్ధే తన లక్ష్యం అన్నారు. వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ డిసి సునీత, జడ్పి సిఈఓ వసంత, డిఆర్‌డిఓ నాగపద్మజ, ఆర్‌డిఓ సుమ, తహసీల్దారు శ్రీనివాస్, సర్పంచ్ సారయ్య, ఆలయ ధర్మకర్తలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బియ్యం ధరల్లో దోపిడీకి చెక్..

దుకాణాల్లో ధరల పట్టికలు తప్పనిసరి
నిర్ణీత ధరలకు మించి విక్రయిస్తే కఠిన చర్యలు
జిల్లా పౌర సరఫరాల అధికారి కిరణ్ హెచ్చరిక

ప్రజాపక్షం/భూపాలపల్లి: బియ్యం విక్రయాల్లో అధిక ధరల వసూళ్లకు తావులేకుండా ప్రతి వ్యాపారి ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా పౌర సరఫరాల అధికారి కిరణ్ ఆదేశించారు. జిల్లాలోని బియ్యం వ్యాపారులు, కిరాణా దుకాణాల యజమానులు తమ దుకాణాల్లో వినియోగదారులకు స్పష్టంగా కనిపించే విధంగా బియ్యం ధరల పట్టికలను తప్పనిసరిగా ప్రదర్శించాలని సూచించారు. మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని (ఐడీవోసీ) పౌర సరఫరాల అధికారి కార్యాలయంలో బియ్యం వ్యాపారులు, కిరాణా అసోసియేషన్ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే బియ్యాన్ని విక్రయించాలని స్పష్టం చేశారు. నిర్ణీత ధరల కంటే అధికంగా వసూలు చేసినా, దుకాణాల్లో ధరల పట్టికలు ప్రదర్శించకపోయినా నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బియ్యం రకాల వారీగా గరిష్ట విక్రయ ధరలు

బిపిటి / కెఎన్ఎం రకం కిలో రూ.66

ఆర్ఎన్ఆర్ / తెలంగాణ సోనా కిలో రూ.74

హెచ్ఎంటి /జెఎస్ఆర్ కిలో రూ.79 ప్రతి దుకాణంలోనూ పై ధరల వివరాలతో కూడిన పట్టికలను వెంటనే ఏర్పాటు చేయాలని వ్యాపారులకు సూచించారు. నాణ్యమైన బియ్యాన్ని నిర్ణీత ధరలకే వినియోగదారులకు అందించాలని తెలిపారు. వినియోగదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని వ్యాపారులందరూ పారదర్శకంగా వ్యాపార లావాదేవీలు నిర్వహించాలని, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ డీఎం రాములు, తూనికలు కొలతల అధికారి శ్రీలత, మార్కెటింగ్ అధికారి, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ అధికారులు, పౌర సరఫరాల శాఖ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, కిరాణా అసోసియేషన్ అధ్యక్షుడు, రైస్ ట్రేడర్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగుదేశం నాయకులు



ప్రజాపక్షం/లింగాలఘణపురం: మండల కేంద్రం లోని స్థానిక పోలీస్ స్టేషన్ లో నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన కే కిషోర్ తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో వారు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి పుష్పగుచ్చాలు అందజేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వృ కోదర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు మోత్కుపల్లి చంద్రశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి బర్ల గిరిబాబు, తెలుగుదేశం పార్టీ తెలుగు యువత మండల అధ్యక్షులు కామి డీ రాజ శేఖర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు కొడి తాల శేఖర్ కుమార్, మండల కమిటీ సభ్యులు గట్ట గల్ల విష్ణు, సోషల్ మీడియా ఇంచార్జి కందుల అక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన జాఫర్‌గఢ్ మోడల్ స్కూల్ విద్యార్థి



ప్రజాపక్షం/జాఫర్‌గడ్: జూలై 30వ తేదీన హనుమకొండ జిల్లాలోని జేఎన్ఎస్ స్టేడియంలో జరిగిన 70వ ఎస్‌జిఎఫ్ అథ్లెటిక్స్ సెలక్షన్స్ లో జాఫర్‌గడ్ మోడల్ స్కూల్ విద్యార్థిని సత్తా చాటింది. మోడల్ స్కూల్ కు చెందిన 8వ తరగతి విద్యార్థిని జి.కేజియా 3000 మీటర్ల రన్నింగ్ లో మొదటి బహుమతి సాధించి మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైందని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.శ్రీకాంత్ తెలిపారు. ఈ నెల 4 మరియు 5 తేదీలలో ఖమ్మం జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జరగబోయే 70వ రాష్ట్రస్థాయి SGF అథ్లెటిక్స్ పోటీలలో ఆమె పాల్గొననుంది. విద్యార్థిని రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.శ్రీకాంత్, పీఈటీలు బి.రాజు, ఏ.శ్రీనాథ్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినందించారు.

విద్యార్థులు చదువు ప్రాధాన్యతను గుర్తించాలి

ప్రజాపక్షం/జాఫర్‌గడ్: విద్యార్థులు ప్రాథమిక దశ నుండే చదువుకు ఉన్న ప్రధాన్యతను గుర్తించాలని విశ్రాంత డీఎఫ్ఓ ఖాజీపేట పురుషోత్తం విద్యార్థులకు సూచించారు. మండలం లోని సూరారం ప్రాథమికోన్నత పాఠశాలకు మంగళవారం యాభై వేల రూపాయలు విలువ చేసే టీవీతో పాటు టీఎల్ ఎం మెటీరియల్ ను ఎన్ పీఛీసీల్ విశ్రాంత ఛీప్ ఇంజనీర్ ఎన్.వేణు గోపాల చార్యులు బహుకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ డీఎఫ్ ఓ పురుషోత్తం మాట్లాడుచూ మనిషి చదువుకుంటే సాధించలేనిదంటూ ఏది ఉండదన్నారు. విద్యార్థులు పీల్డ్ ట్రిఫ్ లకు వెళ్ళినట్లయితే తనవంతుగా సహాయ సహకారాలను అందిస్తానని వివరిస్తూ తన మిత్రుడు దాత అయిన వేణు గోపాల చార్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలోప్రత్యేక ఆహ్వానితులుగా మండల విద్యాధికారి మంగు జయప్రకాష్, కాంప్లెక్స్ హెచ్ఎం షారూన్, పాఠశాల హెచ్ఎం.శ్రీనివాస్, ఉపాధ్యాయురాళ్ళు పీ.మంజుల, టీ.విజయ, పీ.విజయ, సుదర్శనం పాల్గొన్నారు.

యాసంగిలో నీటిని తక్కువగా వినియోగించు పంటలను సాగుచేయాలి



ప్రజాపక్షం/నర్సంపేట: ఎల్ నినో ప్రభావంతో రోజు రోజుకు భూగర్భజలాలు అడుగంటి పోతున్నాయని, యాసంగిలో తక్కువ నీటిని వినియోగించుకునే ఆరుతడి పంటలను సాగుచేసి రైతులు దిగుబడులు పొందాలని నర్సంపేట వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీనివాస్ అన్నారు. నర్సంపేట మండలంలోని గురిజాల గ్రామంలోని రైతు వేదికలో కేత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం ఎక్కువగా ఉనంధున యసంగి లో నీరు ఎక్కువ అవసరాలు ఉన్నా పంటలు కాకుండ నీరు అవసరాలు తక్కువగా ఉన్నా పంటలు వేసుకోవాలన్నారు. అపరాలు పెసల్లు, మినుములు, శనిగ, వేరు శనగ, కుసుమ, అముధం వంటి పంటలు సాగుచేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో పశువైద్యాధికారి శ్రవణ్, ఎంపిడివో శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి కృష్ణ కుమార్, ఏఈ ఇరిగేషన్ రంజిత్, ఏపీఓ ఫాతిమా, వ్యవసాయం విస్తరణ అధికారి అశోక్ , సర్పంచ్ గురిజాల చందర్ రావు, చిన్న గురిజాల కరుణాకర్, గుంటూరుపల్లి కవిత, పంచాయతీ కార్యదర్శి శ్వేత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ ప్రచారానికి జన విజ్ఞాన వేదిక కృషి అభినందనీయం




ప్రజాపక్షం/వరంగల్ : శాస్త్రీయ ప్రచారానికి జన విజ్ఞాన వేదిక చేసే కృషి అభినందనీయమని వరంగల్ జిల్లా విద్యాశాఖాధికారి ప్రశాంత్ రెడ్డి అన్నారు. సోమవారం వరంగల్ జిల్లా డిఈఓ కార్యాయలంలో జన విజ్ఞాన వేదిక ప్రతి సంవత్సరం నిర్వహించే చెకుముఖి టాలెంట్ టెస్ట్ పోస్టర్‌ను డిఈఓ ప్రశాంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు, రెసిడెన్షియల్ విభాగాల్లో 8, 9,10 తరగతులు చదివే విద్యార్థుల మేదస్సులో దాగి ఉన్న సృజనాత్మక తను వెలికి తీసే చెకుముకి టాలెంట్ టెస్ట్ లాంటి పోటీ పరీక్షలకు సన్నతమయ్యే పరీక్షలను నిర్వహించడం అనేది జన విజ్ఞాన వేదిక చేసేటటువంటి గొప్ప కార్యక్రమమన్నారు. ఇలాంటి సమాజాహితానికి సంబంధించిన కార్యక్రమాలు ఏవి ఉన్న, చేసినా నా వంతు సహాయ సహకారులు సంపూర్ణంగా అందిస్తామన్నారు. జేవివి కార్యకర్తలకు జిల్లాలోని ప్రైవేటు, ప్రభుత్వ, రెసిడెన్షియల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అందరూ సహకరించి విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడాలన్నారు. పాఠశాల స్థాయి నవంబర్ 12, మండల స్థాయి నవంబర్ 21, జిల్లా స్థాయి నవంబర్ 28న, రాష్ట్రస్థాయి డిసెంబర్ 11,12,13 తేదీల్లో నిర్వహించ తలపెట్టామని, ఈ సదవకాశాన్ని అన్ని విభాగాలు పాఠశాలలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్కూల్స్ మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో జరిగే ఇంత గొప్ప సృజనాత్మకత సంబరాలకు పూర్తి సహకారం అందిస్తామన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా సైన్స్ ఆఫీసర్ సురేష్ బాబు, సిఎంఓ డాక్టర్ కట్ల శ్రీనివాస్, మోతే ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాస్, సురేష్, నవీన్, శ్రీధర్, రాయపర్తి మండల కన్వీనర్ కరుణాకర్, నీలాద్రి, దుగ్గొండి మండల కన్వీనర్ రాజయ్య, వర్ధన్నపేట కన్వీనర్ లింగమూర్తిగారు తదితరులు పాల్గొన్నారు.

భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్న చాగంటి కోటేశ్వరరావు



ప్రజాపక్షం/ఖిలా వరంగల్: ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, ప్రవచనకర్త డాక్టర్ చాగంటి కోటేశ్వరరావు మంగళవారం ఉదయం వరంగల్‌లోని చారిత్రక శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని సందర్శించారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు చైర్మన్ డాక్టర్ బి శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు, ప్రధానార్చకులు పూర్ణకుంభం, వేదమంత్రాల నడుమ ఘన స్వాగతం పలికారు. ముందుగా గోకులంలో గోప్రదక్షిణ చేసిన చాగంటి కోటేశ్వరరావు అనంతరం శ్రీ వల్లభ గణపతిని దర్శించుకున్నారు. ఆ తర్వాత భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆలయ మహామండపంలో అర్చకులు, వేదపండితులు మహదాశీర్వచనం అందించారు. అనంతరం భక్తులను ఉద్దేశించి ఆయన ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు. ఆయన ప్రవచనాన్ని వినేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ డాక్టర్ శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు గాదె శ్రవణ్‌కుమార్ రెడ్డి, మయూరి రామేశ్వరరావు, కమటం వేణుగోపాల్, మాడిశెట్టి సతీష్, కల్లూరి పవన్‌కుమార్, చిదురాల అంజనీదేవి, పేరాల శ్రీనివాసరావు, రమేష్ చంద్ భంగ్, డాక్టర్ వాసవీరెడ్డి, ప్రధానార్చకులు భద్రకాళి శేషులు, తదితరులు పాల్గొన్నారు.

మేడిగడ్డ బ్యారేజ్ చెక్కుచెదరలేదు



ప్రజాపక్షం/మహాదేవపూర్: మేడిగడ్డ బ్యారేజ్ కూలిపోయిందంటూ కాంగ్రేస్ ప్రభుత్వం చేస్తున్న ప్రచారం అవాస్తవమని మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శించారు.మంగళవారం జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బారేజ్,కాళేశ్వరం ప్రాణహిత గోదావరి సంగమ ప్రాంతాన్ని సిరొంచ,కాళేశ్వరం మధ్య గోదావరం బ్రిడ్జి వద్ద ఉన్న నీటి ప్రవాహాన్ని,కన్నెపల్లి పంప్ హౌజ్ ప్రాంతాన్ని ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్,గణేష్ గుప్త,జీవన్ రెడ్డి,గంప గోవర్ధన్,మన్మంత్ షిండె,బాల సురెందర్,మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు,తెలంగాణ ఉర్దూ అకాడమీ మాజీ చైర్మెన నజీముద్దీన్,విఠల్ రావుతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడిగడ్డ వద్ద 22 వేల క్యూసెక్కుల నీరు రోజుకు సుమారు 2 టిఎంసిల ప్రవాహ దిగువకు వృధాగా పోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు.కన్నెపల్లి పంపును ప్రారంభించి ఎస్సారెస్పి నిజాం సాగర్తో పాటు ఇతర రిజర్వాయర్లను నింపాలని డిమాండ్ చేసారు.సాగు నీరందక రైతుల పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. వెంటనే నీటిని ఎత్తి పోయకపోతే కెటిఆర్ నాయకత్వంలో రైతు పోరుబాట చేపడమని హెచ్చరించారు. ప్రభుత్వం స్పందించకపోతే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నిజామాబాద్‌కు మాజీ ఎమ్మెల్యేలు,మాజీ సర్పంచ్ శ్రీతి బాపు, బిఆర్ఎస్ నాయకులు ఆన్కారి ప్రకాష్,మహిళా నాయకురాలు కేదారి గీతాబాయి తదితరులు ఆపాల్గొన్నారు.

కాజీపేట రైలు కోచ్‌ల తయారీ యూనిట్‌తో జిల్లాకు మహర్దశ

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : కాజీపేట రైలు మాన్యుఫాక్చరింగ్ యూనిట్‌లో భారీ స్థాయిలో రైలు బోగీల తయారీకి రైల్వే బోర్డు ఆమోదం తెలపడం పట్ల సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. డిసెంబర్లో ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా ఈ యూనిట్ ప్రారంభిస్తారని తెలిసింది. మూడేళ్లలో 2,400 బోగీలు, ఆరేళ్లలో 3,200 నాన్ ఏసీ మెము కోచ్‌ల తయారీ లక్ష్యంగా ప్రణాళిక రూపొందించడం హనుమకొండ జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు.ఈ పరిశ్రమ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే స్థానిక యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందన్నారు. అనుబంధ పరిశ్రమలు, చిన్నతరహా వ్యాపారాలు అభివృద్ధి చెంది ఈ ప్రాంత ఆర్థిక ప్రగతికి దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కాజీపేట రైల్వే యూనిట్ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు వేగవంతం చేసి స్థానికులకు ఉపాధిలో ప్రాధాన్యత కల్పించాలని కోరారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

ప్రజాపక్షం/ఖిలా వరంగల్: నగరంలోని శివనగర్ 34వ డివిజన్‌కు చెందిన మార్త రాజు అకాల మరణంతో ఆయన కుటుంబాన్ని ఇండిపెండెంట్ కార్పొరేటర్ అభ్యర్థి మేరుగు అశోక్ పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందజేశారు. ఈ కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బజ్జూరి అంజయ్య, అంకిత అఖిల్, పిన్‌రెడ్డి ప్రణీత్‌రెడ్డి, మాదరపు అనిల్, తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్‌సి ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం కోసం ఐక్యంగా కృషి

ప్రజాపక్షం/నెక్కొండ: నెక్కొండలో మహేశ్వర గార్డెన్స్‌లో నిర్వహించిన ఎంఎల్‌సి ఎన్నికల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ బిఆర్ఎస్ నాయకుడు, తెలంగాణ పంచాచయతీ రాజ్ ట్రిబ్యునల్ మాజీ సభ్యుడు, మాజీ ఎంపిపి గటిక అజయ్ కుమార్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఎల్‌సి, నర్సంపేట నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల నుండి తరలివచ్చిన నాయకులు, కార్యకర్తల ఐక్యత, ఉత్సాహం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేసి ఎంఎల్‌సి ఎన్నికలలో పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని అజయ్‌కుమార్ పిలుపునిచ్చారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పరామర్శ

ప్రజాపక్షం/రాయపర్తి: మండలంలోని సన్నూరు గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మరణించిన లేధాల నర్సయ్య, చిన్నపాక గౌతమి కుటుంబాలను మంగళవారం పాలకుర్తి ఎంఎల్‌ఏ మామిడాల యశస్విని రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని అన్నారు. కష్టకాలం తాను అండగా ఉంటానని భరోసా కల్పించారు. ప్రజలకు ఏ ఆపద వచ్చినా వారి వెన్నంటే ఉంటానని అన్నారు. వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, పెండ్లి మహేందర్ రెడ్డి, బొమ్మేర కళ్యాణ్, చిన్నపాక యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుడి కుటుంబానికి రూ.10లక్షల సాయం అందించాలి

ప్రజాపక్షం/ఖానాపురం: తెలంగాణ ఉద్యమకారుడు లక్ష్మణ్‌గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆర్థికంగా ఆదుకోవాలని ఉద్యమకారులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఉద్యమకారుల కన్వీనర్ వల్లెపు శ్రీను ఆధ్వర్యంలో లక్ష్మణ్‌గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ఉద్యమకారుల కార్యదర్శి రామసహాయం ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు లక్ష్మణ్‌గౌడ్ కుటుంబానికి రూ.10లక్షల ఆర్థికసాయం అందించాలని కోరారు. ఉద్యమకారుల ఆత్మహత్యలు నివారించాలంటే వారికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వల్లెపు శ్రీను, కుంచారపు వెంకట్‌రెడ్డి, కందికట్ల జయ, బూస అశోక్, కోరే రాములు, వల్లె రవి, కానుగంటి సురేష్, ఎస్‌కే నాగుల్, మీరా, ఓర్సు రవి, పాల్గొన్నారు.

బిజెపి ఒబిసి మోర్చా మండల అధ్యక్షునిగా కృపాకర్

ప్రజాపక్షం/పాలకుర్తి: భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షునిగా మండలం లోని బమ్మెర గ్రామానికి చెందిన దేవసాని కృపాకర్‌ను ఎన్నుకున్నట్లు ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సుధాకర్, మండల అధ్యక్షుడు రవికుమార్‌లు తెలిపారు. ఈ సందర్భంగా కృపాకర్ మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గానికి ప్రజలకు న్యాయం చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన మండల పార్టి అధ్యక్షుడు రవి కుమార్, నాయకులు మహేందర్, శ్రీకాంత్, సోమేశ్వర్, సంతోష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాపక్షం/తరిగొప్పుల: మడలంలోని సోలిపురం గ్రామంలో బుధవారం నాడు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని గ్రామ సర్పంచ్ దండం శ్రీనివాస్ తెలిపారు. మెడిసిటీ హాస్పిటల్ ఘనపూర్, మేడ్చల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నామని బీపీ, షుగర్ పరీక్షలు కంటి పరీక్షలతో పాటు చెవి, ముక్కు, గొంతు, పలు రకాల వాటిని పరీక్షించి ఉచిత మందులు పంపిణి చేస్తామని, ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వారి వెంట ధార్ కార్డు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవి, వార్డు మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

బీరాసాగర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

ప్రజాపక్షం/కాళేశ్వరం: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో గల బీరాసాగర్ గ్రామంలోని ఇసుక క్వారీ సమీపంలో మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.ఇసుక లోడ్ చేసుకుని వెళుతున్న లారీ ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొనడంతో మహాదేవపూర్‌కు చెందిన పోత స్వామి(40) అక్కడిక్కడే మృతి చెందాడు.క్వారీలో ఇసుక లోడ్ చేసుకున్న లారీ ప్రధాన రహదారిపైకి వచ్చే క్రమంలో ప్రమాదం జరిగినట్లు సమాచారం.ప్రమాద తీవ్రతకు మృతుడి ముఖం గుర్తుపట్టలేని విధంగా మారింది.మృతుడు మహాదేవపూర్ నుండి మహారాష్ట్రలోని లక్ష్మీపూర్‌లో గల అత్తవారింటికి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా మార్గమధ్యలోని బీరాసాగర్ వద్ద ఇసుక లారీ ఢీకొని మృత్యువాత పడినట్లు సమాచారం.మృతునికి భార్య, ఇద్దరు కూతుర్లు ఉన్నారు.కాంట్రాక్టర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణంగా పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇసుక క్వారీ నిర్వాహకులు నిబంధనలు పాటించకుండా పార్కింగ్ పేరుతో ఇసుక లారీలను రహదారులపై నిలిపివేయడంతో ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నట్లు పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

బస్ షెల్టర్లలో గడ్డి కట్టలు, సిమెంట్ రింగుల తొలగింపు

ప్రజాపక్షం/తరిగొప్పుల: మండలంలోని ఏన్యా నాయక్ తండాలో నిరుపయోగంగా ఉన్న బస్ షెల్టర్లలో రైతులు నిల్వ ఉంచిన గడ్డి కట్టలు, సిమెంట్ రింగులను గ్రామ పంచాయితి సిబ్బంది తొలగించారు. ఇటీవల కురిసిన వర్షాల నేపథ్యంలో రైతులు వ్యవసాయ అవసరాల కోసం వీటిని తాత్కాలికంగా నిల్వ చేశారు. విషయం పంచాయితి దృష్టికి రావడంతో వెంటనే స్పందించి తొలగింపు చర్యలు చేపట్టారు. ప్రయాణికులకు ఇబ్బందులు కలుగకుండా బస్ షెల్టర్లను ప్రజా వినియోగానికి అందుబాటులో ఉంచాలని, ప్రజా స్థలాలలో వ్యక్తిగత వస్తువులు నిల్వ చేయవద్దని పంచాయితి కార్యదర్శి సూచించారు.

మండల సభలో మండిపడ్డ సర్పంచులు

**ప్రజాపక్షం/కమలాపూర్ఃఃః

మంగపేట నూతన ఎస్ఐ మధుకర్‌కు సన్మానం



ప్రజాపక్షం/మంగపేట: మంగపేట పోలీస్‌స్టేషన్ నూతన ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన బి.మధుకర్‌ను మంగపేట మండల ఆదివాసి ప్రజాసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మధుకర్‌కు శుభాకాంక్షలు తెలియజేసి మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ఆదివాసి ప్రజల సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి ప్రజా సంఘాల జేఏసీ అధ్యక్షులు పొలేబోయిన ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి తాటి నాగరాజు, జెవిసి నాయకులు పునెం రాములు, తోలేం సుధాకర్, కొమరం రవి, ఈసం కృష్ణ, గొప్ప చంద్రకాంత్, ఆక తిరుమల రావు, తోలేం నరేష్,పునెం సుధాకర్ పాల్గొన్నారు.

నాటికలతో సామాజిక అంశాలపై విద్యార్థుల అవగాహన

**ప్రజాపక్షం/చిట్యాలఃఃః

ఆరుతడి పంటల సాగుపై రైతులకు అవగాహన



ప్రజాపక్షం/కొల్చారం : భూసారాన్ని కాపాడుకుంటూ పంటల సాగు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి శ్వేతకుమారి రైతులకు సూచించారు. కొల్చారం మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ లతా శ్రీశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో భూసుపోషన్, భూసంరక్షణ పై 'ఖేతీ బచావో అభియాన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలినినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు జొన్న, మొక్కజొన్న, కుసుమ, పొద్దుతిరుగుడు వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. రసాయన ఎరువులు వినియోగాన్ని తగ్గించి, పచ్చిరోట్ట ఎరువులు, జీవ ఎరువులు, సూక్ష్మ పోషకాలను వినియోగిస్తూ సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులను పాటించాలని తెలిపారు. తద్వారా భూసారం పెరిగి నేల ఆరోగ్యం కాపాడబడుతుందని వివరించారు. అలాగే మట్టి నమూనా సేకరణ, పరీక్షల విధానం, వాటి ద్వారా కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. భూసార పరీక్షల ఆధారంగా పంటలకు అవసరమైన పోషకాలను అందించి, సమతుల్య ఎరువుల వినియోగం చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భూమేష్, రైతులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ బీమాపై అవగాహన కలిగి ఉండాలి



ప్రజాపక్షం / నిజాంపేట : ప్రతి ఒక్కరూ బీమాపై అవగాహన కలిగి ఉండాలని తెలంగాణ గ్రామీణ బ్యాంకు నిజాంపేట్ శాఖ మేనేజర్ రాజు సూచించారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం కింద ఇద్దరు మృతుల నామినీలకు రూ.2 లక్షల చొప్పున బీమా చెక్కులను అందజేశారు. గుండెపోటుతో మృతి చెందిన రామింద్ల యాదగిరి భార్య రేణుకకు, అనారోగ్యంతో మృతి చెందిన సాబీరా బేగం భర్త షేక్ రంజాన్‌కు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంజమ్మ లక్ష్మ గౌడ్, ఉపసర్పంచ్ దేవరాజు, గ్రామ కార్యదర్శి మమత, బ్యాంకు సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కంచె లేని ట్రాన్స్‌ఫార్మర్లతో ప్రమాద భయం

ప్రజాపక్షం/ నిజాంపేట్: నిజాంపేట్ మండలం నస్కల్ నుంచి నందగోకుల్ వెళ్లే ప్రధాన రహదారిపై రక్షణ కంచె లేని మూడు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు ప్రమాదకరంగా మారాయి. ఈ మార్గంలో నిత్యం ద్విచక్ర వాహనాలు, భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని కోరుతున్నారు.



జిఒ 317ను అమలు చేసి పదోన్నతులు కల్పించాలి

* జెఎసి స్టీరింగ్ కమిటీ సభ్యుల డిమాండ్



ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: దీర్ఘకాలంగా పెడింగ్‌లో ఉన్న మోడల్ పాఠశాల ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని,జిఒ 317ను అమలు చేసి పదోన్నతులు కల్పించాలని జేఎసి స్టిరింగ్‌కమిటీ సభ్యులు మోడల్ పాఠశాల, కళశాల ప్రిన్సిపాల్ కాటా స్లీవరాజు డిమాండ్ జేశారు. మంగళవారం జాయింట్ యాక్షన్ కమిటీ(జెఎసి) పిలుపు మేరకు స్థానిక తహసీల్దార్, ఎంపిడిఒ, ఎంఈఒకు వినతి పత్రం అందజేసిన సందర్భంగా మాట్లాడారు. మోడల్ పాఠశాల ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డులు జారీ,డిఎ బకాయిలు చెల్లింపు, టిజిటిలకు నోషనల్ బెనిఫిట్స్‌వర్తింప జేయాలని కోరారు, ఆలాగే గంటల ప్రాతిపదికన పనిచేసే టీచర్లకు కనీన వేతనం అందజేయలన్నారు. సుదీర్ఘ కాలంగా సేవలందిస్తున్న అవుట్ సోర్సింగ్ సిబ్బంది ని క్రమబద్దీకరించాలని,ఒకేషనల్ ట్రైనర్లకు జీతాలు సమయానికి అందించటడంతో పాటు ఎంటిఎస్ వర్తింపజేయాలని డిమాండ్ జేశారు. కాంగ్రెస్ ప్రభుత్వమే గతంలో మాడల్ పాఠశాలను ఏర్పాటు చేసిందని గుర్తు జేస్తూ ,ఇప్పుడు ఇదే ప్రభుత్వంలో అధికారంలో ఉన్నందున తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నామని అన్నారు.

మెదక్‌ను కరువు జిల్లాగా ప్రకటించాలి



ప్రజాపక్షం/పాపన్నపేట: ఎలినినో ప్రభావం మూలంగా వర్షాలు పడక పంటలు ఎండి పోతున్నాయని, కరువు నివారణ చర్యలు చేపట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని బీజేపీ మెదక్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ ఆరోపించారు. మంగళవారం రోజు ఆయన విలేకరులతో మాట్లాడుతూ కరువు నివారణతో జిల్లాలో ఖరీఫ్ సీజన్ తీవ్రమైన సంక్షోభం ఎదురుకుంటుందన్నారు. మెదక్ జిల్లాలో 21 మండలాలు ఉంటే కేవలం ఒకే ఒక్క మనోహరాబాద్ మండలాన్ని మాత్రమే కరువు మండలంగా ప్రకటించటం విడ్డూరంగా ఉందని, ఇది ఎంత వరకు సమంజసమో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పాలన్నారు. ఎకరానికి పంట నష్టం రూ.50000 చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాలో తాగు నీటి కొరత ఏర్పడే అవకాశం ఉందని, త్రాగు నీటి సరఫరా కోసం ప్రత్యేమ్నాయ చర్యలు చేపట్టి ప్రజలను ఆదుకోవాలని కోరారు. జిల్లాలో రైతులు వేసిన పంటల వివరాలను ప్రకటించి, ఎన్ని ఎకరాల్లో పంటలు ఎండిపోయాయి తదితర వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు ప్రకటించాలని డిమాండ్ చేశారు.జిల్లా అధికారులు ఎండిన పంటలను నిర్ధిష్టంగా అంచనా వేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని పక్కదారి పట్టించి సీఎంఆర్ అప్పగించని రైస్ మిలర్స్పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీఎంఆర్ కోసం సేకరించిన ధాన్యంలో 3029 టన్నుల బియ్యం తక్కువగా ఉన్నాయని గుర్తించిన అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని ప్రశ్నించారు. జిల్లాలో రైస్ మిల్లులో జరుగుతున్న అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలన్నారు.

బాచారం ఉర్సు వేడుకల్లో పాల్గొన్న పద్మాదేవేందర్ రెడ్డి



ప్రజాపక్షం/పాపన్నపేట: పాపన్నపేట మండలం బాచారం గ్రామంలో సోమవారం నిర్వహించిన ఉర్సు వేడుకల్లో మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పవిత్ర దుర్గయ్య ఆమెకు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని మహిళలతో ఆప్యాయంగా ముచ్చటించిన పద్మాదేవేందర్‌రెడ్డి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముస్లిం మత పెద్దలు సయ్యద్ ఏజాదానిహుస్సేన్, కూతుబుహుస్సేన్, జాకీర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉర్సు వేడుకల్లో పాల్గొని ప్రత్యేక కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ, కులమతాలకు అతీతంగా నిర్వహించుకునే పండుగలు, ఉత్సవాలు ప్రజల మధ్య ఐక్యత, సోదరభావాన్ని మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. ఉర్సు వేడుకలు భక్తి, విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో మతసామరస్యాన్ని, పరస్పర గౌరవాన్ని చాటిచెబుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ సోదరభావంతో కలిసి మెలిసి జీవిస్తూ గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజలంతా ఐకమత్యంతో ఉర్సు వేడుకలను నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు జగన్, మాజీ సర్పంచులు గురుమూర్తి, లింగారెడ్డి, మల్లేశం, శ్రీనాథ్, సంగప్ప, నాయకులు కాశీనాథ్ రావు, దశరథ్, సురేష్, సీహెచ్.బిక్షపతి, దుర్గయ్య, రాము, జానకి బాలు, కృష్ణ, మెదక్ మున్సిపల్ కౌన్సిలర్లు జుబేర్ అహ్మద్, సోహెల్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

చిన్న కంజర్లలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

-రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచన

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



ప్రజాపక్షం/ పటాన్‌చెరు : ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని చిన్న కంజర్ల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వర్షాకాలం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో ప్రభుత్వం తరపున అందిస్తున్న వసతులను రైతులను అడిగి తెలుసుకున్నారు. తుఫాన్ నేపథ్యంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లు ఏర్పాటు చేయడంతో పాటు కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే గోదాములకు తరలించాలని జిల్లా పౌరసరపరా శాఖ అదికారికి ఫోన్‌లో సూచించారు. రైతులు తమ దాన్యాన్ని దళారులకు విక్రయించవద్దని విజ్ఞప్తి చేశారు. కొనుగోలు చేసిన ధాన్యానికి నిర్ధిత గడువులోగా డబ్బులు చెల్లించాలని రాష్ట్రప్రభుత్వాన్ని కోరారు. రైతులకు బకాయ పడిన బోనస్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడీలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ప్రమీల డిసీసీబి డైరెక్టర్ రాఘవేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి అంతిరెడ్డి శ్రీనివాస్ పీఏసి ఎస్ డైరెక్టర్లు రైతులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు సద్వినియోగం చేసుకోవాలి ఏపిఒ జగన్

ప్రజాపక్షం/ రేగోడు: మండల కేంద్రంలోని ఆయా గ్రామాల్లో ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు నిర్మానించుకోవాలని ఏపిఒ జగన్ సోమవారం విలేకరులతో తెలిపారు ఇంకుడు గుంతకు 6500 వస్తాయని అన్నారు ఇది గ్రామపంచాయతీ అకౌంట్లో జమవుతాయని వారి నుండి చెక్కు రూపంలో తీసుకోవాలని అన్నారు దీనికి జాబ్ కార్డు తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు ఉన్నారు

ఈదురు గాలికి నేలకొరిగిన వరి పంట



ప్రజా పక్షం/రేగోడు: మెదక్ జిల్లా మండల కేంద్రంలోని ఆయా గ్రామాల్లో చేతికొచ్చిన వరి పంట ఈదురు గాలి వర్షానికి నెలకొరిగింది. రేగోడు కొత్వాల్ పల్లి వెంకటాపూర్ చౌదర్‌పల్లి తిమ్మాపూర్ గ్రామాల్లో సోమవారం రాత్రి ఈదురుగాళ్లతో కూడిన వర్షం పడింది. వర్షానికి వరి పంట దెబ్బతిందని రైతులు తెలిపారు కోతకు వచ్చిన వరి నెలకు పడిపోవడంతో వరి ధాన్యం పాడైపోతుందని రైతుల ఆందోళన చెందుతున్నారు పంట చేతికొచ్చే సమయంలో వర్షానికి పాడైపోతుందని తెలిపారు రైతులు పొలం గుంటల్లో నీరు నిలవకుండా కాలువలు చేసుకోవాలని వ్యవసాయ అధికారి శ్రీదేవి తెలిపారు రెండు మూడు రోజులు తుఫాన్ ప్రభావంతో వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు

రాష్ట్రస్థాయికి ఎంపికైన పాపన్నపేట కబడ్డీ జట్లు



ప్రజాపక్షం/పాపన్నపేట : పీఎం శ్రీ పాఠశాలల అండర్ 17 కబడ్డీ పోటీలు మంగళవారం నిర్వహించారు. పాపన్నపేట ఉన్నత పాఠశాల బాలుర, బాలికల జట్లు గెలుపొంది రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, పిడి రమేష్ వెల్లడించారు. మెదక్ జిల్లా నుండి 24 పీఎం శ్రీ పాఠశాలలు ఈ పోటీలలో పాల్గొనగా పాపన్నపేట ఉన్నత పాఠశాలకు చెందిన బాలుర జట్టు, బాలికల జట్టు గెలుపొంది రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాయి. హైదరాబాదులో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ మీట్ లో ఈ రెండు జట్లు పాల్గొంటాయని పిడి రమేష్ వెల్లడించారు. జిల్లాస్థాయి పోటీలలో పాపన్నపేట జట్లు రెండింటికి రెండు ఎంపిక కావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

మల్లారెడ్డి కాలేజీ విద్యార్థుల రావే యాక్టివిటి నివేదిక



ప్రజాపక్షం/శివ్వంపేట : మల్లారెడ్డి విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ అగ్రి కల్చర్ సైన్సెస్ బీఎస్సీ చివరి సంవత్సరం విద్యార్థినీలు మంగళవారం రావే యాక్టివిటి నివేది ఆర్యక్రమం నిర్వహించడం జరిగింది. విద్యార్థినీలు సహోర బ్యాంకులు, ఎరువుల దుకాణాలను సందర్శించి రైతులకు బ్యాంకులు పంట రుణాలను అందించే విదానం, రుణానికి కావాల్సిన అర్హత, దరఖాస్తు పక్రియ, వడ్డిరేట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎరువుల దుకాణాలలో రైతులకు అందుబాటులో ఉన్న ఎరువులు, విత్తనాలు, పురుగుల మందుల రకాలు, నాణ్యత, విత్తనాల ధరలను సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా బిఎస్సి అగ్రి కల్చర్ విద్యార్థులు మాట్లాడుతూ గ్రామీణ వ్యవసాయ పనులలో అనుభవం, మెలుకువలు, పెట్టుబడులు, రుణాలు తదితర అంశాలపై అవగాహన పెంచుకోవడం కోసమే రావే యాక్టివిటి నివేదిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి విశ్వవిద్యాలయం బిఎస్సి ఫైనల్ ఇయర్ పిల్లుట్ల గ్రామం బ్యాచ్ విద్యార్థులు శ్రీజ, పద్మావతి, కీర్తిమయి, రాధిక, కిరణ్మయి, రోషిణి తదితరులు పాల్గొన్నారు.

బిసి ఆత్మగౌరవ భవనాలపై ప్రభుత్వ పెత్తనం తగదు



ప్రజాపక్షం/శివ్వంపేట : బీసీ కులాల ఆత్మగౌర వాన్ని దెబ్బతీసేలా ప్రభుత్వం తీసుకువచ్చిన జీఓ నంబర్ 14ను వెంటనే రద్దు చేయాలని రాష్ట్ర మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు పుట్టం పురుషోత్తంరావు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ బిసి కులాల ఆత్మగౌరవ భవనాలపై ప్రభుత్వం పెత్తనం చేయడం తగదని, భవనాల పూర్తి యజమాన్య, నిర్వహణ హక్కులను ఆయయా కుల సంఘాలకే అప్పగించాలని కోరారు. గతంలో కేటాయించిన భూములపై బిసి సంఘాలకు పూర్తి స్వేచ్ఛ కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే36 బిసి కులాలు ఐక్యమై రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

కార్మిక రంగానికి వెన్ను దన్నుగా బీఆర్టీయూ




ప్రజాపక్షం/ పటాన్‌చెరు : పటాన్ చెరు కార్మికుల హక్కుల పరిరక్షణ వారి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న బీఆర్టీయూకు రోజు రోజుకు కార్మికులు నుంచి ఆదరణ పెరుగుతోందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం పటాన్‌చెరు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జేకే పెన్నార్ పరిశ్రమకు చెందిన హెచ్ ఎంఎస్, ఐఎన్‌టియుసి, కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్‌టియు చేరారు. వారందరికి ఎమ్మెల్యే జిఎంఆర్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం హక్కుల సాధన కోసం బిఆర్‌టియు నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత న్యాయమైన వేతనాలు, మెరుగైన పని పరిస్థితుల బిఆర్‌టియు నిరంతరం పోరాటం చేసుందన్నారు. కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత న్యాయమైన వేతనాలు, మెరుగైన పని పరిస్థితుల సాధనకు బిఆర్‌టియు కట్టుబడి ఉందని తెలిపారు. త్వరలో జరగనున్న పరిశ్రమ గుర్తింపు సంఘం ఎన్నికల్లో బిఆర్‌టియు భారీ మెజార్టీతో గెలిపించాలని కార్మికులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి బిఆర్‌టియు రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్, కార్మికులు, శ్రీనివాస్, ఆదినారాయణ, మహేందర్ రెడ్డి, సూర్య చంద్రరావు మల్లేష్, వెంకటేష్, అర్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఐఐటి హైదరాబాద్‌కు 251వ ర్యాంకు

ప్రజాపక్షం/ సంగారెడ్డి : క్యూఎస్ ఆసియా యూనివర్సిటీ ర్యాంకింగ్ 2027 లో ఐఐటి హైదరాబాద్ 19 స్థానాలు మెరుగు పరుచుకుని 251వ ర్యాంకు సాధించింది. గతేడాది 270వ స్థానంలో ఉన్న సంస్థ ఈ సారి మెరుగైన ర్యాంకు సాధించింది. పరిశోదనా ఉత్పాదకత, ఆద్యాపకులు ,అర్హతలు ,విద్యా ప్రతిష్ట, వంటి అంశాల్లో మెరుగైన ప్రతిభ కనబరిచి ఈ పురోగతిని సాధించింది. ఈ సందర్భంగా ఐఐటి హైదరాబాద్ డైరెక్టర్ ప్రోఫెసర్ బీ.ఎస్ మూర్తి మాట్లాడుతూ అద్యాపకులు ,విద్యార్థులు, పరిశోధకులు , సిబ్బంది. సమిష్టి కృషి తోనే ఈ ఘనత సాద్యమైనదని తెలిపారు. సాంకేతిక విద్య పరిశోధనలు ,నూతన ఆవిష్కరణలకు మరింత ప్రాధాన్యత నిస్తూ ముందుకు సాగుతామని పేర్కొన్నారు.

నేరాల నియంత్రణకు నిరంతర పెట్రోలింగ్ నిర్వహించాలి



ప్రజాపక్షం / మెదక్ : నేరాల నియంత్రణకు నిరంతర పెట్రోలింగ్ నిర్వహిస్తూ, అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఆదేశించారు. మంగళవారం మెదక్ జిల్లా శంకరంపేటఆర్, చేగుంట పోలీస్ స్టేషన్లను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసులను పరిశీలించారు. కేసుల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. డ్రగ్స్ దుష్పరిణామాలు, సైబర్ నేరాలపై ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా చైతన్యపరచాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని, పోలీస్ స్టేషన్లకు వచ్చే వారితో మర్యాదగా వ్యవహరించి మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ తనిఖీల్లో తూప్రాన్ సీఐ వెంకట రాజా గౌడ్, శంకరంపేటఆర్ ఎస్ఐ శివనందం, చేగుంట ఎస్ఐ చైతన్య కుమార్ రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

దుబ్బాక నియోజకవర్గని కరువు మండలాలుగా ప్రకటించాలి



ప్రజాపక్షం/సిద్దిపేట : దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు దుబ్బాక నియోజకవర్గం లోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ సిద్దిపేట జిల్లాఉపాధ్యక్షుడు గుండెల్లి ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు మంగళవారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గంపై ప్రభుత్వం వివక్ష చూపడం, కక్ష సాధింపు ధోరణితో వ్యవహరించడం సరికాదని పేర్కొన్నారు. వెంటనే అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని కోరారు. పంటలు ఎండిపోతున్న నేపథ్యంలో రైతులకు తగిన సహాయం అందించడంతో పాటు పశుసంపద రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో దుబ్బాక పట్టణ, మండల అధ్యక్షులు ఇల్లందుల శ్రీనివాస్, బాణాల శ్రీనివాస్, తొగుట, అక్బర్ పేట భూంపల్లి మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, జీడిపల్లి రవి, సీనియర్ నాయకులు కడతల రవీందర్ రెడ్డి కొత్త కిషన్ రెడ్డి, భీమసేన, పంజాల శ్రీనివాస్ గౌడ్, తౌడ శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం సూచించిన ధరలకే బియ్యం విక్రయించాలి



ప్రజాపక్షం / మెదక్ : ప్రభుత్వం సూచించిన ధరలకే బియ్యం విక్రయించాలని, అధిక ధరలకు విక్రయిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా పౌర సరఫరాల అధికారి నిత్యానంద్ హెచ్చరించారు. మంగళవారం పౌర సరఫరాల శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు మెదక్ పట్టణంలోని ఆర్వీదీప్ సూపర్ మార్కెట్, జి.వి. సూపర్ మార్కెట్‌తో పాటు మార్కెట్ లోని ఇతర బియ్యం విక్రయ దుకాణాల్లో అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం సూచించిన గరిష్ట విక్రయ ధరలను వ్యాపారులకు వివరించారు. బీపీటీ / కేఎన్ఎం బియ్యం కిలో రూ.66,ఆర్ఎన్ఆర్ / తెలంగాణ సోనా బియ్యం: కిలో రూ.74, హెచ్ఎంటీ / జేఎస్ఆర్ బియ్యం: కిలో రూ.79, నిర్దేశించిన ధరలకు మించి విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నిత్యానంద్ స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో జిల్లా అసిస్టెంట్ పౌర సరఫరాల అధికారి ఎం.డి. అబ్దుల్ నిస్సార్, పౌర సరఫరాల శాఖ ఇన్‌స్పెక్టర్ తాటి నర్సింలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

హార్వెస్టర్ కింద పడి రైతు మృతి



ప్రజాపక్షం/వెల్దుర్తి : మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం మొహమ్మద్ నగర్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దమ్మగడ్డ తండాలో విషాదం చోటుచేసుకుంది. వరి నూర్పిడి చేస్తుండగా హార్వెస్టర్ కింద పడి కౌలు రైతు మలావత్ శంకర్ (మరణం) అక్కడికక్కడే మృతి చెందాడు. కౌలు పొలంలో నూర్పిడి చేస్తుండగా ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి భార్య భుజాలి ఫిర్యాదు మేరకు వెల్దుర్తి ఎస్ఐ కరుణాకర్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు శంకర్‌కు భార్య, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఆయనకు ఒక ఎకరం పొలం మాత్రమే ఉండటంతో మరో ఎకరం కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నాడు. కౌలు పొలంలో నూర్పిడి చేస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది.

మెదక్‌లో ఘనంగా పిఎం శ్రీ పాఠశాలల కబడ్డీ పోటీలు



ప్రజాపక్షం / మెదక్ : మెదక్ జిల్లా కేంద్రంలోని వెస్లీ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో జిల్లాస్థాయి పీఎం శ్రీ పాఠశాలల కబడ్డీ పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలను జిల్లా విద్యాధికారి ఎస్. రాజు ప్రారంభించారు. జిల్లాలోని 31 పీఎం శ్రీ పాఠశాలల నుంచి సుమారు 650 మంది క్రీడాకారులు పాల్గొనగా 17 ఏళ్ల లోపు బాలబాలికల విభాగాల్లో పాపన్నపేట జట్లు ప్రథమ స్థానాన్ని సాధించాయి. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ, ప్రతి పాఠశాలకు రూ 50000 వేల చొప్పున క్రీడా పరికరాల కొనుగోలుకు టెండర్ ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. విద్యార్థులు క్రీడల్లో నైపుణ్యం పెంపొందించుకొని రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించాలని ఆకాంక్షించారు. పాఠశాల క్రీడా సమాఖ్య కార్యనిర్వాహక కార్యదర్శి ఆర్. నాగరాజు మాట్లాడుతూ, ఈ పోటీల ద్వారా బాలుర, బాలికల విభాగాల్లో 12 మంది చొప్పున జట్లను ఎంపిక చేసి హైదరాబాద్‌లోని పోలీస్ అకాడమీలో జరిగే పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. తదుపరి రోజు వాలీబాల్, ఖో ఖో పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడా ప్రతినిధులు పాల్గొన్నారు.

డిసెంబర్ 26న బాడీ బిల్డింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు



ప్రజాపక్షం/ సిద్దిపేట : సిద్దిపేట జిల్లా బాడీ బిల్డింగ్ కాంపిటీషన్ డిసెంబర్ 26న నిర్వహిస్తున్నట్లు జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు కొండం సంపత్‌రెడ్డి వెల్లడించారు. మంగళశారం సిద్దిపేటలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈనెల 26న బాడీ బిల్డింగ్ పోటీలు నిర్వహించి మిస్టర్ సిద్దిపేట ఛాంపియన్ షిప్ అవార్డుతో పాటు నగదు బహుమతి అందచేయనున్నట్లు తెలిపారు. ఈ బాడీ బిల్డింగ్ పోటీలకు సిద్దిపేట జిల్లా కేంద్రంతో పాటు, జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన బాడీ బిల్డర్స్ ఈ పోటీల్లో పాల్గొనవచ్చని తెలిపారు. ఆసక్తిగల బాడీ బిల్డర్స్ ఈ పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశము బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏర్వ అశోక్, ఉపాధ్యక్షులు సిద్ధిరామేశ్వర్, కోశాధికారి బాలగోని సత్యం, ఆర్గనైజర్ శేఖర్, షోఖత్ తదితరులు పాల్గొన్నారు.

కోనాయపల్లి సర్పంచ్ కార్యదర్శిపై డిఎల్‌పిఒ విచారణ



ప్రజాపక్షం / నిజాంపేట : మనోహరాబాద్ మండలం కోనాయపల్లిలో అక్టోబర్ 18న దళితులపై జరిగిన దాడి ఘటనపై జిల్లా అధికారుల ఆదేశాల మేరకు తూప్రాన్ డిఎల్‌పిఒ సాయిబాబా గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో విచారణ చేపట్టారు. బాధితులు ఘటన వివరాలను అధికారికి వివరించి, సర్పంచ్ మన్నే కళ్యాణ్‌ను పదవి నుంచి తొలగించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేయాలని వినతిపత్రం అందజేశారు. దాడికి గురైన పంచాయితీ కార్మికులను కార్యదర్శి పరామర్శించలేదని, దళితవాడను సందర్శించలేదని బాధితులు ఆరోపించారు. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. దళితులపై దాడికి నిరసనగా నవంబర్ 5న కోనాయపల్లి నుంచి తూప్రాన్ డిఎస్పి కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించనున్నట్లు దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి. శంకర్, కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎం. అడివయ్య తెలిపారు. నవంబర్ 4లోగా సర్పంచ్‌ను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి, కెవిపిఎస్ నాయకులు, బాధితులు నర్సిములు, ప్రవీణ్, నిరంజన్ దాసు, గురుదాస్, శ్రావణి, అర్జున్, మల్లేష్, అండాలు, ఎల్లమ్మ, బిక్షపతి, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టై,బెల్ట్,షూలు అందజేత..

ప్రజాపక్షం/బెజ్జంకి : రాష్ట్ర ప్రభుత్వం పభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తుందని సర్పంచ్ బైర మానస రాజేందర్ అన్నారు మంగళవారం మండల పరిధిలోని దాచారం గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు సర్పంచ్ ఆధ్వర్యంలో టై,బెల్ట్,షూలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేందర్,ఉప సర్పంచ్ దీటి బాల్‌నర్సు,వార్డు సభ్యులు,పాఠశాల సిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టై,బెల్ట్,షూలు అందజేత..

విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సర్పంచ్ గూడెల్లి శ్రీకాంత్ అన్నారు.మంగళవారం మండల పరిధిలోని గూడెం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు సర్పంచ్ ఆధ్వర్యంలో టై,బెల్ట్,షూలను పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులరాలు రేవతి, ఉప సర్పంచ్ యాలాల పర్శరాములు,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షానికి...నెలకొరిగిన వరి పంట

ప్రజాపక్షం/నిజాంపేట : నిజాంపేట మండలంలోని సోమవారం కురిసిన అకాల వర్షానికి పలు గ్రామాల్లో రైతుల పంట పొలాలు నేలకొరిగాయి. నిజాంపేట మండలం నందగోకుల్, నస్కల్, చల్మెడ, రాంపూర్ వివిధ గ్రామాల్లో చేతికొచ్చిన వరిపంట కోత దశలో ఉండగా, అకాల వర్షం కురిసింది. వర్షానికి వరి పంట నేలకొరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నేటికి పలు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం పై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పెనుగోలు ఆదివాసీల భూములకు పట్టాలివ్వాలి

ప్రజాపక్షం/ములుగుః వందల ఏళ్లుగా అడవిని నమ్ముకొని జీవిస్తున్న పెనుగోలు ఆదివాసీల సాగు భూములను మోడీకుంట ప్రాజెక్టు పేరుతో సేకరించ వద్దని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షుడు కొర్స నర్సింహమూర్తి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ములుగు అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్‌కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెసా గ్రామసభలు, 1/59, 1/70 చట్టాలు, అటవీ హక్కుల గుర్తింపు చట్టాలను పట్టించుకోకుండా రెవెన్యూ అధికారులు భూసేకరణకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. వందల ఏళ్లుగా నివసిస్తున్న పెనుగోలు ఆదివాసీలకు నేటికి విద్య, వైద్యం, రహదారి వంటి కనీస



సదుపాయాలు అందలేదన్నారు. అనారోగ్య సమస్యలు తలెత్తితే గుట్టల మధ్య నుండి జోలె కట్టి మోసుకురావాల్సిన పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. జనావాసాలు లేని కొన్ని గ్రామాలకు కోట్లాది రూపాయలతో రహదారులు నిర్మించిన ప్రభుత్వం, ప్రజలు నివసిస్తున్న పెనుగోలుకు రహదారి ఎందుకు లేదని ప్రశ్నించారు. కర్రెగుట్టలకు రహదారి నిర్మాణానికి లేని ఆంక్షలు పెనుగోలు గ్రామానికి ఎందుకు వర్తిస్తున్నాయని నిలదీశారు. ఐదవ పంచవర్ష ప్రణాళికలో ఆదివాసీలు నివసించే ప్రాంతాల్లోనే అభివృద్ధి చేపట్టాలని, వారిని నిర్వాసితులను చేయరాదని సూచించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇన్నేళ్లుగా ప్రభుత్వ సేవలకు దూరంగా ఉన్న ఆదివాసీల భూములను ఇప్పుడు ప్రాజెక్టుల పేరుతో తీసుకోవడం సరికాదన్నారు. పెనుగోలు గ్రామానికి పనులు మంజూరు చేసే అంశాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని అదనపు కలెక్టర్ హామీ ఇచ్చినట్లు నర్సింహమూర్తి వెల్లడించారు.

ప్రభుత్వ శాఖల పనితీరుపై మండల స్థాయి సమీక్ష సమావేశం

ప్రజాపక్షం/వెంకటాపురం (నూగురు): గురువారం ఉదయము పదకొండు గంటలకు వివిధ ప్రభుత్వ శాఖల పనితీరుపై మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. కావున మండల స్థాయి అధికారులు తమ శాఖల యొక్క ప్రగతి నివేదికను తమ కార్యాలయానికి పంపవలసిందిగా తెలిపారు. మండలంలోని సర్పంచ్‌లు, కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు హాజరు కావల్సిందిగా ఆ ప్రకటనలో కోరారు

లక్ష్మణ్ బాబును పరామర్శించిన బీరెల్లి బీఆర్ఎస్ నాయకులు

ప్రజాపక్షం/తాడ్వాయి: ప్రమాదవశాత్తు కాలు బెణకడంతో హైదరాబాద్‌లో చికిత్స పొంది, ప్రస్తుతం ఏటురునాగారంలోని తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబును వీరెల్లి గ్రామ బీఆర్ఎస్ నాయకులు మంగళవారం పరామర్శించారు. ఆయన క్షేమ సమాచారాలను అడిగి తెలుసుకున్న నాయకులు, లక్ష్మణ్ బాబు త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కొలుకుని యథవిధిగ ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీరెల్లి ఉపసర్పంచ్ బాసాని ఆశోక్,మాజీ మండల ప్రధాన కార్యదర్శి పోగు నాగేష్, నాయకులు నూశెట్టి రాము తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల ఆశయాల సాధనకు కృషి చేయాలి

ప్రజాపక్షం/గూడూరు; సమాజంలో సమానత్వం ప్రజల హక్కుల సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల ఆశయాలను కొనసాగించాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో నవంబర్ 1 నుంచి 9 వ తేదీ వరకు నిర్వహిస్తున్న అమరవీరుల సంస్మరణ సభల్లో భాగంగా సోమవారం గూడూరు మండలంలోని జగన్నాయకులగూడెంలో గజ్జి లింగన్న లక్ష్మీ పురంలో ఎల ఉపేందర్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమాలకు మండల వెంకన్న ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భూమి భుక్తి ప్రజల విముక్తి కోసం దోపీడి పీడన అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం అమరవీరులు చేసిన త్యాగాలు మరులేనివని అన్నారు. వారు ఆశించిన సమసమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ కృషి చూయాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా ముందుకు సాగాలని అమరవీరులు చూసిన మార్గంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడాలని అన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకలు కామ్రేడ్లు పులన్న హలావత్ లింగ్య అచ్చన్న లింగన్న కోట్టం వజ్జన్న కడబోయిన నర్సయ్య వేముల యాకాంతం అడ్డూరి వెంకన్న ఉపేందర్ ఒర్రె వెంకన్న సమ్మయ్య ఎల అనిత తదితరులు పాల్గొన్నారు.అరుణోదయ ససాంస్కృతిక సమాఖ్య కళాకారులు మౌనిక యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ జాతీయ కార్యక్రమంలో ఉపాధ్యాయుడికి అరుదైన అవకాశం

ప్రజాపక్షం/గూడూరు; మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఒక్కరూ మారినా చాలు ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ వి గోపినాథ్‌కు మండల ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు.ఇటీవల గుజరాత్ రాష్ట్రంలోని స్టాచ్యూ ఆఫ్ యూనిటీ వద్ద కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన జాతీయ సమైక్యతా దినోత్సవం (ఏక్తా దివస్) కార్యక్రమంలో పాల్గోని తిరిగి వచ్చిన సందర్భంగా ఆయనను ఉపాధ్యాయులు అభినందించారు.మంగళవారం తీగలవేణీ కాంప్లెక్స్‌లో కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఫరూక్ కాంప్లెక్స్ సెక్రటరీ నమల్ వార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమవేశంలో డాక్టర్ గోపినాథ్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. గూడూరు మండలానికి చెందిన ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడు జాతీయ స్థాయి అధికారిక కార్యక్రమంలో పాల్గోనడం మండలానికి గర్వకారమని అన్నారు. ఈసందర్భంగా గోపినాథ్ మాట్లాడుతూ పంరధానమంత్రి నరేంద్ర మోది సమక్షంలో జరిగిన జాతీయ కార్యక్రమంలో పాల్గోనడం తనకు ఎంతో సంతోషాన్ని గౌరవాన్ని కలిగించిందని తెలిపారు. ఈకార్యక్రమంలో టీజీటివిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆంగోత్ ధర్మానాయక్ డీటీఎఫ్ మండల అధ్యక్షుడు దూప్ సింగ్ పీఆర్టియూ జిల్లా నాయకులు నీలం రమేష్ టీపీటీఎఫ్ మండల నాయకులు ఉదయ్ కిరణ్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు అజ్మీర రాముడు ధరావత్ నెహ్రూ యాకుబ్ పోగాకు రామచంద్రయ్య నిఖిల్ సీఆర్‌పీలు గట్టు రజిత రేణుకతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి పిఒకు సర్పంచ్‌ల వినతి

ప్రజాపక్షం/గూడూరు; గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక సదుపాయాలను మెరుగు పరిచి ప్రలకు మెరుగైన వసతులు కల్పించాయాలనే లక్ష్యంతో గూడూరు మండలానికి చెందిన ముగ్గురు గ్రామ సర్పంచ్‌లు ఏటూరు నాగారం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి లెనిల్ టాప్పో ఐఏఎస్‌ను మార్యాదపూర్వకంగా కలిసి అభివృద్ధి పనులు మంజూరు కోసం వినతిపత్రాలు సమర్పించారు. ఈసందర్భంగా సీతానగరం గ్రామ సర్పంచ్ భూక్యా మంగీలాల్ నాయక్ రాములు తండా గ్రామ సర్పంచ్ బాదావత్ రమేష్ నాయక్ లైన్ తండా గ్రామ సర్పంచ్ బానోత్ మానస నరేష్ నాయక్ తమ గ్రామాల్లో నెలకొన్న అభివృద్ధి అవసరాలను ప్రాజెక్ట్ అధికారి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు ప్రజలకు అవసరమైన ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ సంబంధిత వినతి పత్రాలను అందజేశారు. గ్రామాల అవసరాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధి పనుల సాధనకు సర్పంచ్‌లు చేస్తున్న ప్రయత్నం స్థానికంగా ప్రాధాన్యత సంతరించుకుంది

స్కూల్ టీచర్ల సమస్యలు పరిష్కరించాలనీ తాహసిల్దార్‌కు వినతి పత్రం

ప్రజాపక్షం/మరిపెడ: తెలంగాణ రాష్ట్రం లోని మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఎదుర్కోంటున్నా దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలనీ కోరుతూ మోడల్ స్కూల్స్ జాయింటి యాక్షన్ కమిటి ఇచ్చిన పిలుపు మేరకు మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలనీ కోరుతు మంగళవారం మరిపెడ మోడల్ స్కూల్ జెఏసి నాయకులు, యుటిఎఫ్ నాయకులు కలసి మరిపెడ తాసిల్దార్ కృష్ణవేణి కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జనార్ధనా చారి మాట్లడుతూ, టిచర్ల, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలనీ,హెడ్ ఆఫ్ అకౌంట్ సమస్యను పరిష్కరించాలని,టిజిటి టిచర్లకు న్యాయబద్ధంగా నోషనల్ సర్వీస్ బెనిపిట్స్ కల్పించాలనీ, డిఏ లు, బకాయిలు వెంటనే చెల్లించాలనీ, హెల్త్‌కార్డులు అందించాలనీ, 317 జిఓ సమస్య ను పరిష్కరించాలనీ, ఔటొసోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలనీ ప్రభుత్వనికి విజ్ఞప్తి చేశారు.ఎంఎన్‌జేవీసి అధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా దశలవారి ఉద్యమం చేపడుతున్నట్లు తెలిపారు. తెలంగాణ మోడల్‌స్కూల్ టిచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటి కార్యదర్శి కాసగాని నాగరాజు, ఉపాధ్యాక్షులు కృష్ణ ప్రసాద్, యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రావు, నాగర్జున, బాలస్వామి, పాల్గోన్నారు.

ఫోటోగ్రాఫర్ కుటుంబానికి రూ.1.60 లక్షల ఆర్థికసాయం

ప్రజాపక్షం/ములుగుః తెలంగాణ రాష్ట్ర ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అమలు చేస్తున్న కుటుంబ భరోసా పథకం ద్వారా ములుగు జిల్లా వెంకటాపూర్ మండలానికి చెందిన మోడెం వెంకటేశ్వర్లు కుటుంబానికి రూ.1.60 లక్షల ఆర్థికసాయం అందజేశారు. గతేడాది వెంకటేశ్వర్లు మృతి చెందడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబానికి మంగళవారం ములుగు డిఎస్‌పి నలువాల రవీందర్ చేతుల మీదుగా చెక్కును అందజేశారు. రాష్ట్ర అధ్యక్షుడు హుస్సేన్ ఆదేశాల మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గాద లింగమూర్తి ఆధ్వర్యంలో, జిల్లా కార్యనిర్వహణ అధ్యక్షుడు గడదాసు సునీల్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పథకం ద్వారా అందించిన 194న సహాయం ఇది, ఆపదలో ఉన్న ఫోటోగ్రాఫర్



కుటుంబాలకు సంఘం అండగా నిలవడం ఆదర్శనీయమని డిఎస్‌పి రవీందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు దేశిని మహేందర్ గౌడ్, జిల్లా ఆర్గనైజర్ పిల్లలమర్రి రాము, మాజీ జిల్లా అధ్యక్షుడు కందుల రవీందర్, పలువురు సీనియర్ ఫోటోగ్రాఫర్లు, పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



ప్రజాపక్షం, తొర్రూరు : అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 21మంది అర్హులైన లబ్ధిదారులకు కటింగ్ మిషన్లు, జనరేటర్ కిట్లను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందని తెలిపారు. రాష్ట్ర బడ్జెట్‌లో ముస్లింల సంక్షేమానికి రూ.3,500కోట్లు కెటాయించినట్లు చెప్పారు. వైఎస్.రాజశేఖర్‌రెడ్డి హయాంలో ముస్లింలకు విద్య, ఉద్యోగరంగాల్లో నాలుగు శాతం రిజర్వేషన్లు అమలు చేయడం జరిగిందన్నారు. దీంతో ముస్లింలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్‌కుమార్, తురక కాశ సంక్షేమ సంఘం ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బడేసాబ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎండి.జహంగీర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోత్కూరి రవీంద్రాచారి, మున్సిపల్ కౌన్సిలర్, పట్టణ అధ్యక్షుడు ముద్దసాని సురేశ్, తురక కాశ సంఘం నాయకులు ఎస్‌కె.హైదర్, అంజాద్, రహీం, సలీం, యాకూబ్, మహీద్, హుస్సేన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చెవిటి సదాకర్, దేవేందర్‌రాజు, ప్రవీణ్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి

ప్రజాపక్షం/మహబూబాబాద్: ఆశా వర్కర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సమ్మెట రాజమౌళి ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి మంద శంకర్ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు సరిత సుజాత డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సిపిఎం ఆఫీసులో ఏఐటీయూసీ, సిఐటియు, బి ఆర్ టి యు జేఏసీ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆశా వర్కర్లు 28 వేల మంది గత 20 సంవత్సరముల నుండి పనిచేస్తున్నారని, వీరంతా బడుగు బలహీన వర్గాలకు చెందిన మహిళలని, రూరల్‌లో 1000 పట్టణంలో2000 నుండి 5000 మంది ప్రజలకు ఆశాలు సేవలు అందిస్తున్నారని, గర్భిణీలు ఆసుపత్రిలో డెలివరీ అయ్యేవిధంగా చూస్తూ తల్లి బిడ్డల ప్రాణాలను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తున్నా దీంతోపాటు సీజనల్ వ్యాధులు అంటువ్యాధులు దీర్ఘకాలిక వ్యాధులను అరికట్టే బాధ్యతతో వారు పనిచేస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఆశాల సమస్యల పరిష్కారం కోసం 2023 సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 9 వరకు రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులు సమ్మె చేశారని, సమ్మె సందర్భంగా కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో లో 18000 ఫిక్స్ వేతనం ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఆశాల అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ నాయకులు ఆశాలు చేస్తున్న పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొని మేము అధికారంలోకి వచ్చాక ఆశా వర్కర్ల అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి మూడు సంవత్సరాలైనా ఇంతవరకు అమలు కాలేదని వారు విమర్శలు చేశారు. ఆశాలకు రూ.18000 ఫిక్స్ వేతనం, ఉద్యోగ భద్రత,ఈ ఎస్ ఐ, పి ఎఫ్ సౌకర్యం కల్పించాలని ఉద్యోగ భద్రత 50 లక్షల ఇన్సూరెన్స్, రూ. 50,000 మట్టి ఖర్చులకు, రిటర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు చెల్లించాలని, పారితోషికాల్లో సగం పెన్షన్ నిర్ణయించాలని, ప్రతి ఆదివారం, పండగలకు సంవత్సరానికి 20 రోజులు క్యాజువల్ ఆరు నెలలు వేతనంతో కూడిన మెడికల్ సెలవులు ఇవ్వాలని, ప్రసూతి సెలవులు నిర్ణయించాలని, ట్రైనింగ్ చేసిన ఆశాలకు ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని, రెండవ పిఆర్సి లో ఆశా వర్కర్లకు 30వేలు కనీస వేతనం నిర్ణయించి వెంటనే ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.



పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి :ఎర్రబెల్లి

ప్రజాపక్షం/దేవరుప్పుల: గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు నమోదు ప్రక్రియలో అర్హులైన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా తమ పేరును నమోదు చేసుకోవాలని మాజీ మంత్రి, పాలకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు అనేది ప్రతి పట్టభద్రునికి ఉన్న ప్రజాస్వామ్య హక్కు అని, ఆ హక్కును వినియోగించుకోవడానికి ముందుగా ఓటరుగా నమోదు కావాలన్నారు. చివరి తేదీ వరకు వేచి చూడకుండా వీలైనంత త్వరగా అవసరమైన ధృవపత్రాలతో నమోదు ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. మరింత మంది పట్టభద్రులకు అవకాశం కల్పించేలా ఓటరు నమోదు గడువును పొడగించాలని సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు.

పట్టభద్రులను ఓటరుగా నమోదు చేయించాలి

ప్రజాపక్షం, తొర్రూరు: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియకు ఈ నెల 6న చివరి తేది కావడంతో అర్హులైన పట్టభద్రులంతా సకాంలో తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకునేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం తొర్రూరు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కోసం ఏర్పాటు చేసిన ఉచిత ఓటరు నమోదు కేంద్రాన్ని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన ప్రతీ ఒక్కరికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉచిత ఓటరు నమోదు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోత్కూరి రవీంద్రాచారి, పట్టణ అధ్యక్షుడు ముద్దసాని సురేశ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బచ్చలి లక్ష్మణ్, నాయకులు జాటోతు రవినాయక్, మహబూబ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సధాకర్, సతీశ్, అశోక్‌రెడ్డి, కిరణ్, చిదురాల రవి, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

విషాదం .. క్రికెట్ కోసం వెళ్లి యువకుడు మృతి

ప్రజాపక్షం/ పటాన్‌చెరు : కికెట్ కోసం వెళ్లి యువకుడు మృతి చెందిన విషాదం పటాన్‌చెరులో చోటు చేసుకుంది. జీపి కాలనీ బండ్లగూడలో హై టెన్షన్ విద్యుత్ తీగ తగలి 18 ఏళ్ల గౌతమ్ దుర్మరణం చెందాడు. క్రికెట్ ఆడుతున్న సమయంలో బాల్ ఇంటి కప్పు పై పడటంతో దానిని తీసుకునేందుకు వెళ్లి న గౌతమ్ (18) అనే యువకుడు హైటెన్షన్ విద్యుత్ తీగ తగిలి అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడు బీహార్ రాష్ట్రానికి చెందిన యువకుడిగా గుర్తించారు. బాల్ తీసుకునే క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ తీగ తగలడంతో ఈ దుర్ఘటన జరిగినట్లు ప్రాథమిక సమాచారం . చిన్న వయసులోనే యువకుడు మృత్యు వాత పడటంతో స్థానికుల్లో విషాధఛాయాలు అలుముకున్నాయి. అందుకున్న పోలీసు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యప్తు చేపట్టారు.

కాంగ్రెస్ ప్రభుత్వ విఫల పాలన పై పాదయాత్ర చేపడతాం

ప్రజాపక్షం/ నంగారెడ్డి : సదాశివపేట మండలంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింతాప్రభాకర్ హాజరై పార్టీ నాయకులు,కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. అంతకు ముందు పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో తాము ఎదుర్కొంటున్న సమస్యలు అక్రమ అరెస్టులు, వేదింపులు , అవమానాల గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. కార్యకర్తల సమస్యలను సావధానంగా విన్న చింతా ప్రబాకర్ వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ విఫల పాలన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు త్వరలోనే గ్రామ గ్రామాన పాద యాత్ర చేపడతామని ప్రకటించారు. కార్యకర్తలే పార్టీకి వెన్నుముక అని వారి కష్టాసుఖాల్లో ఎల్లప్పుడు తోడుగా ఉంటానని ఎమ్మెల్యే చింతాప్రబాకర్ స్పష్టం చేశారు. పెద్ద గొల్ల అంజనేయులు మండల పార్టీ అధ్యక్షులు,ఈ కార్యక్రమంలోసీడిసి మాజీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్లు, గడీల సుదీర్‌రెడ్డి, కోదూరు రమేష్, కుందన రాజు , పట్టణ పార్టీ అధ్యక్షులు చీల మల్లన్న సీనియర్ నాయకులు చింత సాయినాథ్, ఆత్మ కూరు నగేష్, స్థానిక సర్పంచ్ తొంట కిష్టయ్య, స్థానిక మాజీ సర్పంచులు లక్ష్మారెడ్డి , గడ్డమీద సత్యనారాయణ, మాజీ ఎంపిటీసీలు, సత్యనారాయణ యాదవ్ అమరేందర్‌రెడ్డి సుదాకర్ ,మాదవరెడ్డి, శివకుమార్, అల్లం లలిత ఆహ్మద్ అశోక్, పందరి సర్పంచులు రవికుమార్, కృష్ణారెడ్డి, సంతోష్‌గౌడ్, ప్రమోద్ నవీన్‌కుమార్, నాగరాజు గుడ్ల లక్ష్మణ్ యువత అధ్యక్షులు నరేష్, తదితరులు పాల్గొన్నారు.



కళాశాలలో హెర్బల్ హోమ్‌మెడ్ బ్యూటీ ఎసెన్సియల్స్ పై అవగాహన



ప్రజాపక్షం/సంగారెడ్డి : తార ప్రభుత్వ కళాశాల (స్వయం పత్తి సంగారెడ్డిలో ఇంటర్నల్ క్వాలిటీ ఎసురెన్స్ సెల్ ఆధ్వర్యంలో ఎఫ్,ఐ.సి.సి ఐ లెడర్స్ ఆర్గనైజేషన్ హైదరాబాద్ సహకారంతో హెర్బల్ హోమ్ మెడ్ బ్యూటీ ఎస్‌స్‌టీయల్ అనే అంశంపై ప్రత్యేక అవగాహనతో కూడిన ప్రాక్టికల్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎఫ్ ఐసిసిఐ ఎఫ్ఎల్‌డి చైర్ పర్సన్ సీతా రంజిత్ రెడ్డి హాజరయ్యారు ప్రగతి పథ్ఎఫ్ఐసిసిఐ ఎఫ్ఎల్‌డి కు చెందిసుధా మూల్యా (రిస్సోర్స్ పర్సన్) ఎఫ్ఐసిసిఐ ఎఫ్ఎల్‌ఓ కు చెందిన హెచ్ ఆర్ కల్పన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వనరులు వ్యక్తులు సహజసిద్ధమైన పదార్థాలను ఉపయోగించి ఇంట్లోనే తయారు చేసుకోలిగే వివిధ రకాల సబ్బులు ,క్రిములు, బాడి స్క్రబ్‌లు తదతర సౌందర్య ఉత్పత్తులను ప్రత్యేకంగా తయారు చేసి విద్యార్థులకు వివరించారు. రసాయన పదార్థాలకుఏ ప్రత్యామ్నాయంగా సహజ పదార్థాలను ఎలా ఉపయోగించుకోవాలో ప్రాక్టికల్ ప్రధర్శించారు. విద్యార్థులతో పాటు ఆద్యాపకులు కూడ ఎంతో ఆసక్తిగా ఈ ప్రదర్శనను వీక్షించి పలు విషయాలను నేర్చుకున్నారు. అదే విధంగా గత నెలలో ఎఫ్ఐసిసిఐ ఎఫ్ఎల్‌ఓ సహకారంతో కళాశాల బి.కాం విద్యార్థులకు నిర్వహించిన ట్యాలీ పిఆర్‌ఓ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన విద్యార్థులకు ముఖ్య అతిథి సీతా రంజిత రెడ్డి ధ్రువపత్రాలను పంపిణి చేశారు. ఈవర్క్ ఫాఫ్ విద్యార్థులో స్వయం ఉపాది నైపుణ్యాలు ,సృజనాత్మకత ,సహజ ఉత్పత్తుల తయారీపై అవగాహన పెంపొందిచడానికి ఎంతగానో దోహదపడిందని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థులకు నైపుణాబివృద్దిలతో పాటు ఉపాది అవకాశాలను పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలను భవిష్యతులో కూడా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జీ ,వైస్ ప్రిన్సిల్ డా. సుచిత్ర సింగ్ , డా కెసుజాత ఐసిఎసి కో ఆర్డినేటర్ డా. కె. వాణి ట్యాలీ కార్యక్రమ సమన్వయకర్త డా. ఆర్ కరుణ తదతర అద్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథం అలవర్చాలి

ప్రజాపక్షం/రాయపర్తి: విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని మండల విద్యాశాఖాధికారి వెన్నంపల్లి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక గత 37 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న చెకుముకి టాలెంట్ టెస్ట్ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు. పాఠశాల దశ నుండే విద్యార్థులకు మూఢ విశ్వాసాల పట్ల అవగాహన కల్పించి విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దాలన్నారు. సత్యాన్వేషణే ప్రధాన ధ్యేయంగా జనవిజ్ఞాన వేదిక చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అనంతరం మండల జెవివి కన్వీనర్ గుండు కరుణాకర్ మాట్లాడుతూ నవంబర్ 12న పాఠశాల స్థాయి, నవంబర్ 21న మండల స్థాయి, నవంబర్ 28న జిల్లా స్థాయి, డిసెంబర్ 11 నుండి 13 వరకు రాష్ట్ర స్థాయి చెకుముకి టాలెంట్ పరీక్షలు 8, 9, 10 తరగతుల విద్యార్థులకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున పరీక్ష అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరభద్ర శర్మ, ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఎవిఆర్ చార్యులు, వీరన్న, రంగు శ్రీనివాస్, కుమారస్వామి, పద్మావతి, జయప్రకాష్, రవీందర్, కృష్ణమూర్తి, సాబీర్, విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 5న నల్ల నర్సింహులు వర్ధంతి



ప్రజాపక్షం/ వరంగల్ : చేనేత ముద్దు బిడ్డ,సాయుధ పోరాట యోధుడుతెలంగాణ టైగర్ కామ్రేడ్ నల్ల నర్సింహులు 33వ వర్ధంతిని నవంబర్ 5 న నిర్వహించి వారి ఆశయాల సాధనకు ప్రతిన బూనాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామ తాలూకా కడవెండి గ్రామంలో నిరుపేద చేనేత కార్మిక కుటుంబంలో లచ్చయ్యలచ్చమ్మ దంపతులకు జన్మించిన నల్ల నర్సింహులు చిన్న వయసులోనే భూస్వాములు చేస్తున్న దౌర్జన్యాలను ఎదిరించి పోరుబాట పట్టాడని, ఆ ప్రాంతంలో వినునూరు దేశ్‌ముఖ్ దుర్మార్గాలకు వ్యతిరేకంగా పేద ప్రజలను సమీకరించి చైతన్యంతో సంఘటిత పరచి ప్రజా ఉద్యమ బాట పట్టాడన్నారు. నిజాం, నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఆంధ్ర మహాసభ కమ్యూనిస్టు పార్టీల పిలుపుతో జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ముందు వరుసలో ఉండి ధైర్య సాహసాలతో పోరాడినాడన్నారు. అనేకసార్లు అరెస్టులు కాబడి, చిత్ర హింసలకు గురై, జైల్లో నిర్బంధించబడి, ఉరిశిక్ష విధించబడి చివరి క్షణంలో రద్దు కాబడిందన్నారు. ఎన్ని నిర్బంధాలు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో ఎదిరించి నిలిచి పోరాడిన విప్లవ యోధుడని, తెలంగాణ టైగర్ గా ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన విప్లవకారుడిగా చరిత్రలో నిలిచి పోయారని, తెలంగాణ పోరాట చరిత్రలో వారి పేరు సువర్ణక్షరాలతో లిఖించ తగినదన్నారు. అమరుల త్యాగాలతో దేశానికి స్వాతంత్రం వచ్చిన, హైదరాబాద్ సంస్థానం భారత్ లో విలీనమైన, తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన ప్రభుత్వాలు మారినా పాలకులు మారినా చేనేత తదితర చేతి వృత్తిదారుల సమస్యలు, బిసి, ఎస్సీ, ఎస్టీ బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యలు పరిష్కరించబడలేదన్నారు. ఈకార్యక్రమంలో లింగబత్తిని యాదగిరి,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ రోడ్డు తవ్వకాలపై చర్యలు తీసుకోవాలి



ప్రజాపక్షం/చేర్యాల : అనుమతులు లేకుండా రోడ్లు తవ్వి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలసి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా అందె అశోక్ మాట్లాడుతూ, చేర్యాల అంగడి బజార్ నుంచి పెద్దమ్మ గడ్డ, ఆకునూర్ వరకు తవ్వకాలతో ధ్వంసమైన రోడ్డును వెంటనే మరమ్మతులు చేపట్టాలని అశోక్ కోరారు. ఈ సమస్యపై అధికారులు నిర్లక్ష్యం వీడకపోతే సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యుడు ఈరి భూమయ్య, మండల కోశాధికారి నంగి కనుకయ్య, మండల కార్యవర్గ సభ్యులు గూడెపు సుదర్శన్ సీపీఐ శాఖ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పొట్లపల్లి శ్రీనివాసరావు

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : జిల్లాకు చెందిన ప్రముఖ కవి, రచయిత లయన్ పొట్లపల్లి శ్రీనివాసరావు తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు.తెలంగాణ రచయితల సంఘం ఆవిర్భవించి పన్నేండ్లు పూర్తి అవుతున్న సందర్భంగా సోమవారం హైదరాబాదులోని రవీంద్ర భారతిలో వర్తమాన సాహిత్యంతెలంగాణ భాష అనే అంశంపై సభా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం తెరసం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నాళేశ్వరం శంకరం అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావేశంలో శ్రీనివాసరావు సేవలను గుర్తించి సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా నియమిస్తున్నట్లు కార్యవర్గం పేర్కొంది. కవిగా, రచయితగా, సామాజిక సేవకుడిగా పలు రంగాలలో సేవలందిస్తున్న శ్రీనివాసరావు ప్రధానకార్యదర్శిగా ఎంపికవ్వడం పట్ల తెరసం వ్యవస్థాపకులు డాక్టర్ నందిని సిధారెడ్డి, పూర్వ కార్యదర్శి డా.వి. శంకర్, జిల్లాకు చెందిన కవులు డాక్టర్ బన్న అయిలయ్య, విఆర్ విద్యార్థి, నెల్లుట్ల రమాదేవి, కొమర్రాజు రామలక్ష్మితో పాటు, తెరసం జిల్లా ప్రధానకార్యదర్శి బిల్ల మహేందర్, కార్యవర్గ సభ్యులు గట్టు రాధిక, కార్తీకరాజు, పకులవాసు, హాజీనూరొద్దీన్ తదితరులు హర్షం ప్రకటించారు.

అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో ప్రజా పోరాటాలు

ప్రజాపక్షం/గూడూరు; అమరవీరులు చేసిన ప్రాణత్యాగాల స్ఫూర్తితో దేశ విముక్తి కోసం ప్రజల హక్కుల సాధన కోసం పోరాటాలు కొనసాగించాలని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి పిలుపునిచ్చారు. నవంబర్ 1నుంచి 7 వరకు నిర్వహిస్తున్న అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా గూడూరులోని పార్టీ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల దేశంలో పేదరికం నిరుద్యోగం పెరుగుతున్నాయని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.వ్యవసాయ రంగ సమస్యలను పరిష్కరించడంలో పాలకులు విఫలమయ్యారని విమర్శించారు.రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించేలా చట్టం చేయాలని దేశవ్యాప్తంగా రైతులు ఉద్యమించినా ప్రభుత్వాలు స్పందించడం లేదన్నారు.కనీస వేతానాల కోసం కార్మికులు పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తున్నారని వారి ఉద్యమాలకు ప్రజలంతా మద్దుతుగా నిలవాలని కోరారు. ఓట్ల తొలగింపు ప్రక్రియ ప్రజాస్వామ్యానికి నష్టం కలిగిస్తోందని 13 కోట్ల 45 లక్షల ఓట్లు తొలగించారంటూ ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులు నెలకొన్నా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.భారత విప్లవోద్యమంలో వందలాది మంది అమరవీరులు తమ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే వారికి ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈకార్యక్రమంలో అఖిల భారత ఐక్యరైతు సంఘం (ఎఐయుకెఎస్) నాయకులు కోడి సోమన్న పీఓడబ్లూ జిల్లా కార్యదర్శి ముయ్యబోయిన భద్రక్క సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు ఈరెల్లి కొమురన్న పెద్దకాసు కొమురుమల్లు నిలపోంగు వెంకటయ్య మూడు రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.